ॐ

శ్రీ సాయి మాస్టర్ భక్తులందరికీ నమస్కారములు. మీకు తెలియనిది నేను చెప్పలేను. శ్రీ మాష్టరుగారు నాకు చెప్పిన విషయం మీకు అందిస్తున్నాను. చాలమంది మానవుల కంటే గాడిదలే మేలన్నారు శ్రీ మాష్టారు. అవి గంధపుచెక్కలను ఒక చోటు నుండి లారి వద్దకు మోస్తూ మనకు సేవ చేస్తున్నాయి. మనకెంత గొప్ప సత్యాలు తెలిసినా ప్రక్కవారితో పంచుకోము. అందుకే చాలామంది కంటే గాడిదలే మేలన్నాయి. గాడిద కాకూడదని ఈ లెటర్ పంపుచున్నాను.

సాయి చరిత్రలో శ్రీ సాయి "నీ పూర్వ పుణ్యం గట్టిది గనుక ఇక్కడి కొచ్చావు" అంటారు. మహనీయుల దర్శన ఆశీస్సులే గాక వారి కృప పొందేందుకు మన పుణ్యం కారణమన్న మాట. భగవద్గీతలో ఈ పుణ్యాన్ని తపస్సు అని అన్నారు. ఇది శారీరక, వాచక, మానసిక తపస్సు అని చెప్పారు. శారీరక తపస్సులో తక్కిన రెండూ కలుస్తాయి. దేవ, ద్విజ, గురు ప్రాజ్ఞా పూజనం అన్నారు. దీనిని చక్కగా ఆచరించి - శారీరక, వాచక, మానసికంగా ఆచరించి తరించమన్నారు. దీనినే పూజ్య శ్రీ మాష్టారు త్రికరణ శుద్ధిగల పూజ అని అన్నారు. శరీరం, నోరు, మనస్సులను త్రికరణములు అన్నారు. ఈ మూడు ఒకటిగా ఉండడమే త్రికరణ శుద్ధి. చేత్తో పూలు వేస్తూ, మనసులో కోర్టు విషయం, వడ్డీ వ్యాపారం, కోదలు సాధింపులు ఆలో చిస్తూ, నోటితో మరొక నామం చెప్పకుండా - శరీరం, మనస్సు, నోరు ఏకంగా పనిచేయడం. శ్రీ మాస్టారు మన పూజలకు త్రికరణ శుద్ధి లోపించింది యాంత్రికము, లాంఛన ప్రాయమైన పూజలు చేస్తున్నాము. అలాకాకుండా సజీవమైన పూజలు చేయడం నేర్చుకొని సత్వర ఫలితాలు పొందండి అన్నారు.

సజీవమైన పూజ చేయడం ఎలా

మన పూజ యాంత్రికము లాంచన ప్రాయము కాకుండా చేయడం ఎలాగు ?

దీనిని శ్రీ మాష్టారు చేసి చూపించారు. శ్రీ మాష్టార్ట స్మృతులు అనే గ్రంధములో కొత్తూరు ప్రసాద్ స్మృతులలో మాస్టారు పూజచేయడం వివరించారు. - మన గురువును గూర్చి యాంత్రిక లాంఛనప్రాయ పారాయణ మాని విస్తారంగా తెలుసుకొని హృదయ గతం చేసుకోవాలి. కళ్ళు చదివితే చాలదు. కళ్ళు పుస్తకం చదువుతూ మనసులో ఎన్నో ఆలోచనలు చేయవచ్చు. పుస్తకం మూస్తే ఏమి చదివింది గుర్తుండదు. మనం చదివేటప్పుడు మనసుపెట్టి విన్న ప్రక్కవానికి బాగా వంట పడుతుంది. మనకేమీ గుర్తు రాదు. ఎందుకు మనసు ఆ లీలలోగాక ఎక్కడో ఏదో ఆలోచిస్తుంది. అలా కాకుండా ఉండేందుకు ఒక సులభ మార్గం చెప్పారు. పూజలోని నామాల అర్థము బాగా హృదయానికి పట్టేటట్లు తెలుసు కోవాలి. ఆ నామాన్ని చెపుతూ దానికి సంబందించిన లీలను నిదానంగా మననం చేయాలి. ఎన్ని లీలలనైనా ఒకే నామం చెపుతూ, ఎంతసేపైనా మననంచేయవచ్చు. ఒక పుస్తకంలో పేజీకి ఒక నామం వ్రాసి ఉంచుకొని ఆ నామానికి సంబందించిన లీలలన్నీ ఒక్కొక్కటి ఒక్కొక్క వాక్యంలో వ్రాసి పెట్టుకొనేది. మధ్యలో కొన్ని నామాలకు లీలలు తెలియ లేదు వదిలేసి తెలిసిన వాటికే వ్రాయి. మరొక రోజు వారి కృపతో ఆ తెలియని నామాలకు కూడా తెలిసి వ్రాసుకుంటాము. కొన్నాళ్ళ నామం చూచే లీలలు మననం చేసుకునేది. కొన్నాళ్ళకు నాయం చెప్పగానే వద్దన్నా ఆ లీలలన్నీ వరుసగా సినిమాలాగా మనసులో దొర్ల సాగుతాయి. ఆ లీలలు స్మరించినంత సేపు నీ మనసు ఎక్కడికి పోదు. అప్పుడు మనం బాబా చెప్పిన 3వ రకం ధ్యానం చేస్తున్నామన్న మాట. బాబా చెప్పిన 4 ధ్యాన పద్ధతులేవి?

1. కేవలం ఆనందంగా ధ్యానించు.
2. నకసిక పర్యంతం నా రూపాన్నే చింతన చెయ్యి
3. నా లీలలు చింతన చెయ్యి
4. ప్రేమతో నా నామాన్ని పిలువు.

ఇది సరిగా చేయాలంటే మనం మన చుట్టు ప్రక్కల వాళ్ళ కోసం బ్రతకాలి అనుకోవడం మానాలి. అంటే వాళ్ళకు మంచి చేయాలని బ్రతక చూడడం మానాలని అర్థం కాదు. వాళ్ళకు బొచ్చు కుక్క ఉంది, మనకూ ఒకటుండాలి. వాళ్ళకు బుల్లెట్ మోటారు సైకిలుంది అప్పు చేసైనా కొనాలి. ఇక ఎన్నయినా. "దేవుడు ఎలా ఉంచాడో అలా ఉండు" అన్న బాబా వాక్యం పై విశ్వాసముంచాలి. ఎట్లాగైనా నీకేది ప్రాప్తమో అదే వస్తుంది. వెంపర్లాడు, అన్యాయాలకు వడి గట్టి పాపం సంపాదించడం తప్పు ఇంకేమీ లేదు. ఏది వచ్చినా ఏది పొయినా పొవచ్చు. దేవుడు ఉంచినట్లు ఉండకుంటే అనంతమైన ఆనందం, గురు కృప మాత్రం నిశ్రయంగా రావు రావు. మనం ఎన్ని పూజలు, వ్రతాలు, అయ్యప్ప స్వామి దీక్షలు చేసినా ఆనందం రాదు. అది రావాలంటే పై మాట యందు విశ్వాసముంచాలి. అదే వైరాగ్యం. వెంపర్లాడి, చీకులతో మ్రగ్గిపోవడం బాబాను మ్రొక్క బడులనే లంచాలతో కొన చూస్తే ఆయన ఒకటి రెండు సార్లు మన కోరిక తీర్చ వచ్చు తర్వాత "నీ ఖర్మకు నిన్ను విడుస్తాను" అన్న మాటపై నిలుస్తారు. అందుకే శ్రీ వెంకయ స్యామి వారు ఆశ పొతే అంతా పోతుండాయ్యా అన్నారు.

నేడు మాష్టారి పంటచేలో విపరీతమైన తెగులుపడింది. వారి ఆశయాలను పాడుచేస్తుంది ఈ తెగులు. సాయి చరిత్రలో చెన్నబసవప్ప, వీరభద్రప్పల వలె కావద్దని శ్రీ మాష్టారు మొత్తుకుంటే - ప్రతి సత్సంగములోను పార్టీలు చూస్తున్నాము. సత్సంగం లేకున్నా బాగుండేది. సాయి సర్వసమర్థతపై మన కేమి విశ్వాసముంది. మాష్టారు చూపిన మార్గం ఎందుకు అనుసరించమో తెలియదు . ఎందుకు

ఆచరించము. ఇష్టము, అయిష్టము పోక. మన అన్నంలో మనమే విషం కలుపుకొని తినేస్తున్నాము.

మాష్టారి మార్గం

1. సత్సంగంలో అభిప్రాయ బేధాలు వచ్చాయి. ఏది చేయాలో చీట్లు వేయండి. ఏది వస్తే దాన్ని అందరూ ఆనందంగా ఆచరించి మన స్నేహం బలపరుచుకుందాం. కొందరు చీట్లకే అంగీకరించారు, చస్తే అంగీకరించరు. సాయిని ప్రార్థించి నన్ను ఈ రొచ్చులో నుండి బయట పడవేయి ప్రభో అని చెప్పుకుంటే వారు తప్పక పడేస్తారు. ఇది నా అనుభవం.
2. సాయి అంటే ఈ 5½ అ|| మనిషేనని తలచేవారు నన్ను అసలు చూడనట్లే అని ఆయన చెపితే, శ్రీమాషారు చద్దన్నం తిని తోటి వారికి సేవచేసి మనకు మార్గం చూపితే మన మందిరాలు, సత్సంగాలు ఏమిచేస్తున్నాయి, డబ్బంతా ఉత్సవాలు, డెకరేషన్స్, ప్రసాదాలు కొనేందుకు అన్నదానాలకు తగలేస్తున్నారు. అన్ని దానాలలోకి అన్న దానం గొప్పదన్నారు గదా, ఎవరికి అన్నం దానం చేయమన్నారు. “ఆకలై కొంగు పట్టే వారుకి అన్నం పెట్ట మన్నారు” ఆకలవ్వాలి ధనికుడు, పేదవాడు ఆనిలేదు. కొంగు పట్టాలి అంటే అన్నం పెట్టమని అడగాలి. మన అన్నాదానాలన్నీ అలా జరుగుతున్నాయా? మీరే ఆలో చించుకోండి? మరీ ఘోరం బిక్షగాళ్ళ బంతి వేరే. లక్షాది కారుల పంక్తి వేరే. ఎందుకు అలా special treatment ఇవ్వ కుంటే చందాలు రావు అంటారు. సాయి మొక్క సామర్థ్యం తెలిసిన భావమేనా, 10రూ దక్షిణ

రాని రోజూ కూడా 200 రూ జేబులో నుండి తీశారు. మాస్టారు ఫండ్స్ ఫండ్స్ ఎలా ఖర్చు పెట్టుకున్నారు.

1. పేదలకు వైద్య సౌకర్యం
2. అన్నం, గుడ్డ. మంచి ఆహారం
3. వాళ్ళు పేదరికంలో మ్రగకుండా జీవనోపాధిని సంపాదించు కునేందుకు మందిరం ఫండ్స్ వాడుదాం. శ్రీమాషారి ప్రింటింగ్ ప్రెస్- ఎందరికి బ్రతుకు తెరువు శాశ్వతంగా చూ పించిందో చూడండి. అదిపోయింది ఈనాడు.
4. మేధావంతులైన విద్యార్థులు దేశానికి పనికి వస్తారు. వారు ఆర్థిక స్తోమతలేనివారైతే వారికి మన ఫండ్స్ ఖర్చు పెట్టండి అన్నారు. అందుకే తానొక్కడే ఎందరో మేధావులను చదివించారు. మాట సహాయం చేశారు. మరిమనమో డెకరేషన్, అబ్బా వాళ్ళు భలే గ్రాండ్‌గా చేశారు అనుకునేటట్లు చేయాలు అని చేస్తున్నాము. విద్యానగర్‌లో వారి కాలంలో మామిడాకులు అలంకరణే. రంగు కాగితాలు కరెంటు బల్బులు పెట్టనిచ్చే వారు కాదు. మరి మనం నేటి సత్సంగాల వ్యవహారం చెప్పనక్కరలేదు. ఇదంతా చూచి ఆయన తన చేనుకు పడ్డ తెగలు చూచి నవ్వుకుంటూ ఉంటారు.
5. ఆధ్యాత్మక లైబ్రరీలు పెట్టమన్నారు. లైబ్రరీ ఎందరు ఉపయోగించారు

అన్నది మన ధ్యేయం కాకూడదన్నారు. డిటెక్టివ్‌లు, నావల్స్ చదివే లైబ్రరీకి వేల మంది వచ్చినా ఒకటే చక్కని ఆధ్యాత్మిక లైబ్రరీకి ఒక్కరొచ్చినా ఎంతో గొప్పే. నేడు మాస్టారు చెప్పి రెకమెండ్ చేసిన జ్ఞానేశ్వరీ భగవద్గీత అసలు దొరకడమే లేదు. ఆ మహనీయుడు 12 సం॥ పిల్లవాడు. మానవుని ఆధ్యాత్మిక రోగాలన్నింటికి మందు చెప్పారు. అలాంటి పుస్తకం అచ్చువేయించే కార్యం మనందరమూ తీసుకుంటే శ్రీ మాష్టారు సంతోషిస్తారు. కానీ బాబాకు నాలుగు కిరీటాలు బంగారువి, 100 డ్రెస్సులు కుట్టిస్తే కాదు. శ్రీ మాష్టారు దయ తలచి వార్తాలాపం అచ్చు వేయించారు. ఈ జ్ఞానేశ్వర్ భగవద్గీత కూడా అలాచేస్తే వారి ఆశయం సిద్ధించేందుకు మన వంతు సహకరించిన వాళ్ళ మవుతాము. మనందరము మనిషికి 5 రూ వేసుకున్నా పుస్తకం ప్రింట్ అవుతుంది. ఎందరి దగ్గరో లెక్కకు మించిన ధనం భగవంతుని చేత ప్రసాదించబడి ఉంది. దాన్ని ఇలాంటి మంచి పనులకు ఉపయోగించి మాష్టారికి, బాబాకి సంతోషం కలిగించండి. ఒక్క సాధకునకు ఒక్క ప్రశ్నకు సమాధానం ఆ గ్రంథం నుండి లభించినా నీవు పెట్టిన 75వేల రూపాయలు సద్వినియోగమైనట్టే.

పిచ్చి మార్గాన వెళ్ళే నేటి సంఘాన్ని ఆ మహానీయుడు ఏమి దుయ్య పట్టాడో. దానం చేసిన వసువులుపై పేర్లు వేయించుకోవడం అధర్మము చేసినట్లేనంటారు, జ్ఞానేశ్వరులు. ఇది మాష్టారు ఆచరించి చూపారు. ఈ జ్ఞానేశ్వరీ అనే గ్రంథం ఉందని కూడ నాకు తెలియదు. శ్రీ మాష్టారే దాన్ని తెప్పించి చదువమన్నారు. ఇప్పుడా గ్రంథమే దొరకదు. కొనేవారు చదివేవారు లేరు. ప్రేమమూర్తివైన ఓ తండ్రీ ఆ గ్రంధం ముద్రింప జేసి మాకు చేయూతనియ్యి తండ్రీ.

ఇవి కొన్నే ఇలాంటివి ఇంకెన్నో చెప్పారు. గాని ఇక్కడ ఇంకా పొడిగించడం బాగులేదని సెలవు తీసుకుంటున్నాను.

పూజ్య గురుదేవులు శ్రీ మాష్టార్ మహరాజ్‌కు జై.